పాలిచ్చే బర్రెను అమ్మి, మీరు దున్నపోతును తెచ్చుకున్నరు? దాని వల్ల ఏమైంది?

• నల్లముఖం పిల్లి!

నల్లముఖం పిల్లిపోయి.. సచ్చిపోయిన ఎలుకను పట్టిందట.. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చుడుతోనే కృష్ణా నీళ్లను కేఆర్ఎంబీకి కట్టబెట్టింది!

• అసెంబ్లీలోనే జనరేటర్ పెట్టినోళ్లు..

యాడికి పోయింది మన కరెంటు? కట్కబంజేసినట్టు ఎందుకు ఆగింది? అసెంబ్లీలోనే జనరేటర్ పెట్టినోళ్లు మనకు కరెంటిస్తరా? రైతుబంధు ఏమైపోయింది? దద్దమ్మల రాజ్యముంటే, చేతకాని రాజ్యముంటే ఇట్లనే ఉంటది!


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 14.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+ 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 + 8 Pages NIPUNA supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 230 ‖ వెల (Price) రూ.6.50


బుధవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 6-17. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి పగలు 12-09 వరకు. నక్షత్రం: రేవతి ఉదయం 10-43 వరకు, తదుపరి అశ్విని. వర్జ్యం: తెల్లవారుజామున 5-39 నుంచి మర్నాడు ఉదయం 7-10 వరకు. రాహుకాలం: పగలు 12-30 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-07 నుంచి పగలు 12-53 వరకు. అమృతకాలం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-58 వరకు, పునర్ అమృతకాలం రాత్రి 2-37 నుంచి తెల్లవారుజామున 4-07 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline







మంగళవారం నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ వద్ద బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగసభకు అశేషంగా హాజరైన జనవాహినికి కేసీఆర్ అభివాదం.

## నా కట్టె కాలేదాకా..

# తెలంగాణ కోసమే!

## మన హక్కుల కోసం పులిలా కొట్లాడుతా

## నల్లగొండ సభలో కేసీఆర్ రణ గర్జన

నీళ్లు లేకుంటే మనకు బతుకేలేదు.. ఇది జీవన్మరణ సమస్య

ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగిస్తే.. చిప్పపట్టి అడుక్కోవాలె

కృష్ణా నీళ్లలో సంపూర్ణ వాటా దక్కేదాక పోరాటం ఆగదు

నీళ్ల వాటా విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

దొంగమాటలు చెప్పి తప్పించుకుంటమంటే కుదరదు

మొగోడైతే కేంద్ర సర్కారుతో, ట్రిబ్యునల్‌తో పోరాడాలె

ఆర్నెల్లలో వాటాల లెక్క తేల్చాలె.. హక్కు చూపాలె: కేసీఆర్

75 రోజుల తర్వాత..

**ఆ గొంతు మళ్లీ మరఫిరంగిలా మోగింది!**

నవంబర్ 28న కేసీఆర్ చివరి ఎన్నికల ప్రచార సభ. మళ్లా ఫిబ్రవరి 13న 'చలో నల్లగొండ' సభతో ప్రజలముందుకు వచ్చారు కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం తన పనితీరుకు ఎంచుకున్న వందరోజులు పూర్తికావడానికి మిగిలింది 25 రోజులే.

కానీ ఈ 75 రోజుల గడువులో తెలంగాణ ఏం కోల్పోయింది? ఎంత నష్టం జరిగింది? నీళ్ల లెక్క.. కరెంటు లెక్క.. తెలంగాణ హక్కుల లెక్క అన్నీ ప్రజలకు కేసీఆర్ వివరించారు. కాలికి గాయమైనా.. ఆయనలో దూకుడు తగ్గలేదు. ప్రసంగంలో అదే పదును, అంతే వేగం, ఒకే స్పష్టత! గాయపడిన కాలానికి కాయకల్ప చికిత్స చేసేందుకు వచ్చినట్టుగా కనిపించారు కేసీఆర్.

నాకు చేతనైనా కాకపోయినా, నా కట్టె కాలేవరకు తెలంగాణకు అన్యాయం జరిగితే.. చివరి శ్వాసవరకు పులిలాగ లేసి కొట్లాడుత. అంతేతప్ప పిల్లిలాగ ఉండను. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరునూరైనా ఏ విషయంలోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వను.

### • కేసీఆర్‌ను సంపి.. మీరుంటరా?

'చలో నల్లగొండ' అంటే.. కేసీఆర్‌ను తిరగ నియ్యం అంటున్నరు. అంత మొగోళ్లా? కేసీఆర్‌ని తిరగనియ్యరట. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనియ్యరా? ఏంజేస్తరు? సంపేస్తరా? దా.. సంపుదువు దా..! ఏపాటి సంపుతవో... కేసీఆర్‌ని సంపి మీరు ఉంటరా? ఇది పద్ధతా?

### • రాష్ట్రం తెచ్చిన నాకు తండ్లాట ఉంటది!

సభలో ఉన్నవాళ్లకు, టీవీలల్ల నా ఉపన్యాసం వింటున్నవాళ్లకు నేను దండం పెట్టి చెప్తున్న. నేను మీ బిడ్డను. పదిహేనేండ్లు పోరాడి, చావునోట్లో తలకాయపెట్టి, చివరకు చావుదలదాకా పోయి ఈ తెలంగాణ తెచ్చిన. అందుకే నాకు గర్జుంటది, ఫికర్ ఉంటది. తండ్లాట ఉంటది. తెలంగాణ నాశనం కావద్దనే తపన ఉంటది. దీన్ని అర్థంచేసుకుని, ఎప్పుడు పిలుపునిచ్చినా సిద్ధంగా ఉండాలె. ప్రభుత్వం దమన నీతిని ఎండగట్టి.. చాలా చేయాల్సి ఉంటది.


ప్రత్యేక కథనాలు లోపలిపేజీల్లో...


మేడిగడ్డలో రెండు మూడు పిల్లర్లు కుంగిపోయినయ్. నాగార్జునసాగర్‌లో కుంగిపోలేదా? కడెం ప్రాజెక్టులో గేట్లు కొట్టుకు పోలేదా? మొన్నటిదాకా మూసీ ప్రాజెక్టు గేట్లు సక్కగా ఉండెనా? కొట్టుకుపోలేదా? ఏదన్నయితే సదరాలి. మంచిగ చేసి, రైతులకు నీళ్లు ఇయ్యాలె. ఇది రాజకీయమా? గోదావరి ప్రధాన ఉపనదే ప్రాణహిత. ఇయ్యాల కూడా ఐదు వేల క్యూసెక్కుల నీళ్లొస్తున్నయ్. అది ఎత్తిపోయాలె. కాఫర్‌డ్యామ్ పెట్టి కూడా నీళ్లు ఎత్తి పోయొచ్చు. ఎల్ఎండీ నింపాలె. రైతులకు నీళ్లియ్యాలె. కానీ వాళ్లేం చేస్తున్నరు? మేడిగడ్డకు పోతాం. బొందలగడ్డకు పోతాం అంటున్నరు. మేడిగడ్డ కాడ ఏం ఉన్నది? అసెంబ్లీ అయిన తర్వాత మీ బండారం బయటపెడుతం. అసెంబ్లీ తర్వాత మేం కూడా మేడిగడ్డ పోతం. మీ చరిత్ర ఎండగడుతం. కేసీఆర్‌ను బదనాం చేయాలనే దుష్టబుద్ధి పెట్టుకుని రైతుల పొలాలను ఎండగొడ్తరా?

### చెప్పులు రైతుల కాళ్లకు కూడా ఉంటయ్

రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టుండి అని అంటవా? ఎన్ని గుండెలురా మీకు? ఎట్ల మాట్లాడుతరు? కండకావరమా.. కండ్లు నెత్తికెక్కినయా? ప్రజలనా అనేదట్లా! ఒక్కమాట చెప్తున్న. నోటిదురుసు మాట్లాడేటోళ్లారా జాగ్రత్త!... పంటలు పండిచ్చే రైతులకు కూడా చెప్పులు ఉంటయ్. రైతుల చెప్పులెట్లుంటయ్. బందవస్త్ ఉంటయ్. గట్టిగుంటయ్. ఒక్కటే చెప్పుదెబ్బతోని మూడు పళ్లు ఊసిపోతయ్. దానికోసమేనా మీరు అడిగేది?



- ఐదేండ్లు అధికారంలో ఉండండి.. మాకు అభ్యంతరం లేదు
- దమ్ముంటే మేం చేసినదానికన్నా మంచిగ జేసి చూపాలె
- ఇది ఒకప్పటి ఎడ్డి తెలంగాణ కాదు.. టైగర్ తెలంగాణ
- కరెంటుకు, నీళ్లకు ఇబ్బందిపెడితే ఎక్కడికక్కడ నిలదీస్తం
- వదిలిపెట్టం.. ప్రజాక్షేత్రంలో వెంబడపడుతం, వేటాడుతం
- తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను తెలంగాణల తిరగనీయరట..
- ఏం సంపుతరా? దా.. నన్ను సంపి మీరు ఉంటరా?
- డబుల్ స్పీడ్‌తో మేం మళ్లా అధికారంలోకి వస్తం
- రాజకీయ సభ కానే కాదిది.. ఉద్యమ సభ, హెచ్చరిక సభ
- పదవులు, పైరవీలు, పైసలే తప్ప వాళ్లకేనాడూ ప్రజలు పట్టలె
- కేసీఆర్‌ను తిడితే, బదనాం చేస్తే మీరు పెద్దోళ్లవుతరా?
- అధికారం శాశ్వతం కాదు, తెలంగాణ హక్కులు శాశ్వతం
- వాళ్లకు నిధుల మీద అవగాహన లేదు.. నీళ్ల మీదా లేదు
- ఆరు నూరైనా తెలంగాణకు అన్యాయం జరగనివ్వం











## బోనస్.. బోగస్

**మరో గ్యారెంటీకి మంగళం**

వరికి రూ.500 బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ

అమలుపై ఇప్పుడు నాలుక మడత

మద్దతు ధర కంటే మార్కెట్ ధర ఎక్కువుంటే బోనస్ ఇచ్చేది లేదన్న కోదండరెడ్డి


› 13


## జేఈఈలో జయకేతనం

మెయిన్ –1 ఫలితాల్లో తెలంగాణ రికార్డు

ఏడుగురికి 100 పర్సంటైల్

జాతీయస్థాయిలో 23 మంది విజయభేరి

సత్తా చాటిన అథ్లెట్ శ్రీయశాస్ మోహన్ కల్లూరి


› 8


## గురుకుల ఫలితాలు రహస్యం

క్యాటగిరీల్లో కటాఫ్ వెల్లడించని బోర్డు

భర్తీ ప్రక్రియపై అభ్యర్థుల్లో ఆందోళన

రైతు ఉద్యమం 2.0




## ఢిల్లీపై రైతు దండుయాత్ర

కిసాన్ సంఘాల 'చలో ఢిల్లీ' మార్చ్ తీవ్ర ఉద్రిక్తం.. బారికేడ్లు బద్దలు కొట్టేందుకు యత్నం

భద్రత కట్టుదిట్టం.. టియర్‌గ్యాస్ ప్రయోగించిన పోలీసులు.. 60 మందికి పైగా గాయాలు

సింఘు, టిక్రి సరిహద్దులు మూసివేత.. సుదీర్ఘ ఉద్యమానికి సిద్ధం: రైతు నేతలు


› 7




ఏపీకి రాజధాని కట్టేదాకా..

## ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్

మాకు రాజధాని లేనందున మరికొంతకాలం వెసులుబాటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతాం

వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి కొత్త ప్రతిపాదన

సుబ్బారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం: వేముల

జూన్ 2తో ఉమ్మడి రాజధానికి ముగింపు


› 3